


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ యాదాద్రి సూర్యాపేట
గురువారం 02, అక్టోబర్ 2025 పేజీలు - 8


## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు
# రాజకీయ పార్టీలు సహకరించాలి : జిల్లా కలెక్టర్

సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ ః జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లాకలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్, అభ్యర్థులు ఎన్నికలలో ఉపయోగించే వాహనాలు మైక్‌లు, భోజనాలు, ఫ్లెక్సీ, లేబర్ చార్జీలు, కరపత్రాలు, పోస్టర్లు, ఎల్‌ఈడీ స్క్రీన్‌లు తదితర అంశాలకు చెందిన వస్తువుల ధరల వివరాలు రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. షెడ్యూల్ విడుదలైన నాటి నుంచే ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో కొత్తగా ఎటువంటి పథకాల ప్రారంభాలు, శంకుస్థాపనలు, గ్రౌండింగ్ ఉండవని చెప్పారు. సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారాన్ని, అసత్య ప్రచారాన్ని ప్రసారం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో అందరు సహకరించి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో రాజకీయ పార్టీల మీటింగ్‌లు, ర్యాలీల కొరకు అనుమతులు తీసుకోవాలన్నారు. సభలలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేయొద్దన్నారు. ఎవరికైనా ఎన్నికలు సందేహాలు ఉన్నా కలెక్టర్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటుచేస్తామని అక్కడ ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావే శంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జెడ్పీ సీఈవో వివి అప్పారావు, డీపీవో యాదగిరి, వివిధ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వరరావు, బడుగుల లింగయ్యయాదవ్, నిమ్మల శ్రీనివాస్, కోట గోపి, స్టాలిన్, బెజవాడ వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, జెడ్పీ డిప్యూటీ సీఈవో శిరీష, డీఎల్‌పీవో నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు
# దసరా పండుగ శుభాకాంక్షలు

### తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ (విజయదశమి) సంద ర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయా నికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని ఆయ న చెప్పారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం, పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం, శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలం గాణకు ప్రత్యేకమని గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో దసరా పండుగ ఘనంగా జరుపుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.



# విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ప్రాజెక్టులు

### – ప్రాజెక్ట్ ఫైల్‌ను పరిశీలించి అభినందించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ప్రాజెక్టులు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మునుగోడు మండలం పులిపలుపుల గ్రామానికి చెందిన కంభంపాటి కిరణ్ కుమార్తె కంభంపాటి హర్షిత స్కూల్ ప్రాజెక్టు ఫైల్‌ని బుధవారం పరిశీలించి హర్షించారు. కంభంపాటి హర్షిత హైదరాబాదులోని శ్రీ చైతన్య స్కూల్లో 9వ తరగతి చదువుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్‌లో చూపిన సృజనాత్మకత, కృషిని ప్రశంసిస్తూ విద్యార్థిని హర్షితను ఆయన అభినందించారు. యువత శ్రద్ధగా చదువుకుంటూ మంచి భవిష్యత్తు సాధించాలని సూచించారు. ఆయన వెంట సిపిఐ మండలం కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాస్, పరమేశలు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని భువనగిరి జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎం.హనుమంతరావు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయా నికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగను ఇంటిల్లిపాది ఆనందోత్సవాలతో జరుపుకోవాలని జిల్లా కలెక్ట ర్ ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని చేపట్టిన ప్రతి కార్యక్రమం సఫలికృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. దుర్గామాత అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని అమ్మవారి కరుణాకటాక్షాలతో శిభిక్షంగా సుఖంగా సంతోషాలతో జీవించాలని అభిలాషించారు.




## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు

### – భాజాపా బూత్ అధ్యక్షులు కానుగు శేఖర్

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి భారతీయ జనత పార్టీ లక్కారం 57వ బూత్ అధ్యక్షులు కానుగు శేఖర్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. లోక కంటకుల, దుష్టశక్తుల మీద దైవ శక్తుల స్ఫూర్తిదాయక విజయానికి దసరా పండగ ప్రతీక అన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, సంతోషాలతో తూలతూగేలా అందరికీ జగన్మాత దీవెనలు లభించాలని కానుగు శేఖర్ ఆకాంక్షించారు.

# బీసీ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

## సంబరాలలో పాల్గొన్న కుంభం కీర్తి రెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మంగళవారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి పాల్గొని ఆడపడుచులకు సద్దల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసి వారితోపాటు బతుకమ్మ సంబరాలలో పాల్గొని ఆటపాటలతో నృత్యాలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగలని ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలతో బతుకమ్మ పండుగ ముగుస్తుందని అనంతరం విజయదశమి దసరా పండుగను తెలంగాణ ప్రజలు ఘనంగా జరుపుకుంటారని అన్నారు అదేవిధంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్థిక సహాయం అందజేసిన డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కోటయ్య ఇటీవల మరణించడంతో బుధవారము డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి వారి కుటుంబ సభ్యులకు విమర్శించి రూ.10,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాసుల అంజయ్య, భూషణ్ గౌడ్, నరసింహ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాస కళ్యాణం



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని మాండ్ర గ్రామ శివారులో ఉన్న అనంత స్వర్ణగిరి శ్రీపట్టాభి రామునికి ఘనంగా మాస కళ్యాణం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ, నరేందర్ రెడ్డి మమత దంపతుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంఠాచార్యులు, పురోహితులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, శివానంద్‌లు గణపతి పూజ, పుణ్యావాహ వచనం, స్వామి వారికి అభిషేకం, నూతన పట్టువస్త్రాల అలంకరణ, కళ్యాణ తంతు ఘనంగా నిర్వహించారు. ఈ మాస కళ్యాణంలో వినయ్ కుమార్ లక్ష్మిప్రసన్న, నల్ల బిక్షం రెడ్డి, బత్తుని రమేష్, కృష్ణారెడ్డి, గురిజ, అశోక్, స్వామి, వెంకన్న పాల్గొన్నారు.

# స్వామికి వెండి నేత్రాలు సమర్పించిన సుదర్శన్‌రెడ్డి



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః చిన్నారాయణపురం శివారులో గుట్టపై వేసిన శ్రీశంభు లింగేశ్వర స్వామికి నార్కెట్‌పల్లి మండలం ఏనుగులదొర్లి గ్రామానికి చెందిన పాటి సుదర్శన్‌రెడ్డి ధనమ్మ దంపతులు దేవాలయ ప్రధాన అర్చకుడు సైదాచార్యులకు బుధవారం వెండి నేత్రాలను అందజేశారు. అనంతరం దేవాలయం ప్రధాన పూజారి సైదాచార్యులు మాట్లాడుతూ గురువారం దసరా పండుగ పురస్కరించుకొని శ్రీ శంభులింగేశ్వర స్వామికి ఉదయం 6.30 నుంచి 10.30 వరకు స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించబడుతాయన్నారు. దేవస్థానం నందు వాహన పూజలు చేయబడుతాయని భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పరామర్శించిన ఊషయ్య గౌడ్

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన మానుపాటి దశరథ అనారోగ్యంతో మరణించడంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య గౌడ్ ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గుత్తా నర్సిరెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెల్లంల గోపాల్‌రెడ్డి, జక్కని పరమేష్, మాజీ వార్డు మెంబర్ సోమనబోయిన యాదయ్య, చిరుమర్తి నరసింహ, బొడిగ యాదయ్య, మేళ యాదయ్య, బొడిగ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# పరామర్శించిన మల్లికార్జున్ రెడ్డి

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడ గ్రామానికి చెందిన బండారు యాదగిరి మరణించడం జరిగింది. నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. నార్కెట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామానికి చెందిన బండ ఐలమ్మ మరణించడంతో మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామంలో బండ నవీన్ కాలికి గాయమై చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించారు. నార్కెట్‌పల్లి మండలం గుమ్మల బావి బోనాల రావణాసమ్మ మరణించడంతో వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు తాజా మాజీ సర్పంచ్ మాల్గా బాలకృష్ణ, బత్తుల అంజిరెడ్డి, దాసుజు కోటి, కనకాల సతీష్, బండారు రాంబాబు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డు శ్రీనగర్ కాలనీకి చెందిన పిల్లుట్ల బుదేవమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. తెలంగాణ విద్యాసమితి రాష్ట్ర అధ్యక్షులు పెండెం తారక్‌గౌడ్ వారి మిత్ర బృందం కలిసి అందించిన రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులుషేక్ సైదాలు మృతురాలి కుమారులైన పిల్లుట్ల లింగయ్య, సైదులుకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తారక్‌గౌడ్ భవిష్య త్తులో మరిన్న సేవా కార్యక్రమాలు చేపట్టి పేదవారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యల్లమ్మ వెంకటేశ్వర్లు, పిల్లుట్ల నర్సింహా, బానోతు రమ్య,ప్రశాంత్, బానోతు నాగ, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

# ఎంపిటిసి జడ్‌పిటిసి ఎన్నికల పై శిక్షణా కార్యక్రమం

చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు సంబంధించిన ప్రీసైడింగ్, అసిస్టెంట్ ప్రీసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో వి.వి రామచంద్రరావు, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపిడివో భూపాల్‌రెడ్డిలు మాట్లాడుతున్న ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎన్నికల నియామవళి పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, శిక్షకులు హర్షవర్ధన్, కరుణాకర్, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పై పిఓ, ఏపిఓలకు శిక్షణా కార్యక్రమం

మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ ః మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పిఓ, ఏపివోలకు బుధవారం రైతువేదిక నందు శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిడివో ఖాజా అసర్‌అలీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, మండల విద్యాధికారి వెంకటరెడ్డి, ఎంపివో జగదీష్, మాస్టర ట్రైనర్స్ ఉపేందర్, వీరయ్య, జాఫర్‌లు పాల్గొని ఎన్నికలలో ఎదురయ్యే వివిధ సమస్యలపై, ఎన్నికలు నిర్వహించే విధానం, ఎదురయ్యే సమస్యల గురించి వివరించడం జరిగింది. ఎన్నికలు సజావుగా జరిగేలా ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు.

# కాంగ్రెస్ బిఆర్‌ఎస్ నాయకులు తహసీల్దార్ ముందు బైండోవర్

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని కుతుబ్‌షాపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్,బిఆర్‌ఎస్ పార్టీ నాయకులను బుధవారం ఎస్‌ఐ చలికంటి నరేష్ తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ నరేష్ మాట్లాడుతూ ఎన్నికలు శాంతియు తంగా,సజావుగా జరిగేలా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాజకీయ వర్గాల మధ్య ఎలాంటి విభేదాలు,గొడవలు తలెత్తకుండా కఠినమైన పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియామవళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు చట్టపరమైన పరిధిలోనే వ్యవహరించాలని, ఎవరైనా హింసాత్మక చర్యలకు పాల్పడిన,ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చట్టం ముందు నిలబెట్టబడతారని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియామవళిని ప్రజలందరూ పాటించాలి

## – సిఐ చరమందరాజు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః జడ్‌పిటిసి,ఎంపిటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియామవళిని సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ పాటించాలని సిఐ చరమందరాజు బుధవార ం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండాలన్నారు. గతంలో దసరా పండుగ సందర్భంగా అల్లర్లు, గొడవలు సృష్టించిన సర్కిల్ పరిధిలోని 35 మందిని ముందస్తుగా బైండోవర్ చేసిన నట్లు ఆయన తెలిపారు.

# సంఘటిత భారత నిర్మాణమే ఆర్.ఎస్. ఎస్ లక్ష్యం

## – బండిరాజుల శంకర్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః వ్యక్తి నిర్మాణం ద్వారా సంఘలిత భారత్ నిర్మాణమే రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ లక్ష్యమని ఆర్. ఎస్. ఎస్. యాదాద్రి భువనగిరి జిల్లా సహసంఘచాలక్ బండిరాజరుల శంఖర్ అన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంతంగి గ్రామంలొ నిర్వహించిన విజయదశిమి ఉత్సవంలో ఆయన పాల్గోని మాట్లాడుతూ.. 1925లో విజయదశిమి పర్వదినం రోజున కేవలం ఐదుగురు బాలలతో పరమ పూజ్య డాక్టర్ జీ స్థాపించిన రా.స్వ. సం. ఇంతితై వటుడింతై అన్న చందంగా ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా వేలాది శాఖలతో, లక్షలాది మంది స్వయం సేవకులతో కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. సంఘానికి ఊపిరి అయిన శాఖా పద్దతి ద్వారా దేశం కోసం పని చేసే ఎంతో మంది కార్యకర్తలు నిర్మాణమై దేశ సేవలో ముందున్నారని అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "పంచ పరివర్తన్" పై ప్రత్యేక శ్రద్దతో సంఘం కార్యక్రమాల రూపకల్పన చేసిందని చెబుతూ సమాజంలో ఎలాంటి అంతరాలు లేని సామాజిక సమరసత సాధన, కుటుంబ వ్యవస్థను శక్తివంతం చేయడం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, స్వదే శీ భావనను పెంపోందించడం, పౌర విధులను సక్రమంగా పాటించడం ఈ ఐదు విషయాల పట్ల సమాజంలో జాగృతి కల్పించడం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపోందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న నిమ్స్ రిటైర్డ్ ఉద్యోగి యంజాల యాదయ్య మాట్లాడుతూ.. రాష్ట్రీయ స్వయం సేవక సంఘం చేస్తున్న సేవలు ఎంతో శ్లాఘనీయమని అన్నారు. కార్యక్రమానికి ముందు పంతంగి గ్రామ విధుల్లో పథసంచలన్ నిర్వహించారు. కార్యక్రమంలో బాతరాజు ఆగయ్య, చినుకని యువరాజు, వెలిజాల మహేష్, దూడల బిక్షం, చినుకని మల్లేశం, శాగ చంద్ర శేఖర్, బాతరాజు వెంకటేష్, భాస్కర్, లింగస్వామి, శేఖర్ తదితరులు పాల్గోన్నారు.

సూర్య
02-10-2025 గురువారం

# మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ దిగ్విజయం






దామరచర్ల, మేజర్‌న్యూస్ : దసరా సెలవులను సద్వినియోగం చేసుకుంటూ బ్యూటి అండ్ వెలేనేస్, హెల్త్ కేర్ వృత్తి విద్యా కోర్సులను అభ్యసిస్తున్న బోత్తలపాలెం మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు దామరచర్ల మండల కేంద్రంలోని సాయి సిరి బ్యూటీ పార్లర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దామరచర్ల మండల ప్రభుత్వ ఆసుపత్రిలలో విజయవంతంగా పది రోజుల ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 21న ప్రారంభమై ఈ కార్యక్రమం బుదవారం పూర్తయింది. ఈ పదిరోజుల్లో విద్యార్థులు మొత్తం 80 గంటల వృత్తి శిక్షణను దిగ్విజయంగా పూర్తి చేశారు. విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణతో నైపుణ్యాల పెంపు. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం పై మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి, ఒకేషనల్ ట్రైనర్స్ మండలి కవిత, పేరుపాక దుర్గ మాట్లాడుతూ విదార్థులకు 10 రోజుల పాటు ఈ వృత్యాంతర శిక్షణ అందించిన అనంతరం సర్టిఫికేట్లను కళాశాల ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి చేతుల మీదుగా అందజేయునున్నట్లు తెలిపారు.

# మంతపురి యువకుడికి గోల్డ్ మెడల్ ఘనత




ఆలేరు, మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి గర్వకారణంగా నిలిచే విధంగా స్థానిక యువకుడు పల్లె ఇంద్ర కుమార్ విశేష గౌరవాన్ని అందుకున్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ కుమారుడు అయిన ఇంద్ర కుమార్,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ప్రతిభను చాటుకుని బంగారు పతకాన్ని సాధించారు.లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో అసాధారణ ప్రతిభను కనబరిచినందుకు గాను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని స్వీకరించడం ద్వారా ఆయన తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వర్గాలు, అధ్యాపకులు ఆయనను అభినందించారు. పల్లె ఇంద్ర కుమార్ ఈ విజయంతో తల్లిదండ్రులకు,కుటుంబానికి, గ్రామానికి, ఆలేరు మండలానికి గర్వకారణమయ్యారు.విద్యా రంగంలో కష్టపడి సాధించిన ఈ గౌరవం యువతకు ప్రేరణనిచ్చేలా ఉందని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు.

## ప్రపంచ వృద్ధాప్య దినోత్సవం సందర్భంగా

# ఫ్రెండ్స్ క్లబ్ సేవా కార్యక్రమం




ఆలేరు, మేజర్‌న్యూస్ : ప్రపంచ వృద్ధాప్య దినోత్సవం సందర్భంగా మేరా యువ భారత్ సౌజన్యంతో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా మూడు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో రాయిగిరిలోని సహృదయ వృద్ధాశ్రమంలో 45 మంది వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, మాజీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ నాయకులు, జిల్లా గౌరవాధ్యక్షులు మంద సోమరాజు, ఆలేరు ఎస్‌టీఓ పరిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పరిగెల రాములు,పూల చంద్రకుమార్ (కమాండర్), చిందం విజయకుమార్ (వ్యాయామ ఉపాధ్యాయులు), సురేందర్, పారునంది రాహుల్ తేజ, మాధవ్ కిరణ్, పూల కళ్యాణ్ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు రఫీ మాట్లాడుతూ వృద్ధులను గుర్తించి సేవ చేయడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. వృద్ధుల పట్ల మానవీయ దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మణికంఠ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ వద్ద మణికంఠ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సుక్క పందుల పద్మ జంగయ్య గౌడ్, అయ్యప్ప గురు స్వామి మట్ట యాదయ్య, మాజీ సర్పంచ్ చిలక రాజు జంగయ్య, మనీ, ఎస్.పి.రామస్వామి, కాటం రాజు, దొంతగోని వెంకటేష్, కొత్త మల్లయ్య, దొంతగోని శేఖర్, మారంపెల్లి సోమయ్య, దొంతగోని శ్రీశైలం, కొప్పుల జంగయ్య గౌడ్, బాధపెల్లి నిరంజన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి



చిట్యాల, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పిట్టంపల్లి గ్రామ అభివృద్ధికి తమ పార్టీ శాయశక్తులా కృషి చేసిందని తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి సిపిఎం బలపర్చిన వారే సర్పంచ్, ఉప సర్పంచ్‌గా, ఎంపిటిసి సభ్యులుగా ఎంపీకైనారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల నాయకులు అరూరి శ్రీను మెట్టు నర్సింహా, పరమేశం, బలరాం, బాతరాజు గోపాల్, వెంకటేష్, యాదయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదు

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



మునగాల, మేజర్‌న్యూస్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గారెంటీలు 420 హామీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ఈ స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం నాడు మునగాల వాసవి భవన్లో టిఆర్ఎస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఎగరేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ నియోజకవర్గంలో ప్రజలే నా బిడ్డలని ప్రగాల్బాలు పలికిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రజలకు 22 నెలల కాలంలో చేసింది ఏమీ లేదని విమర్శించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ప్రజలను ఓటు అడుగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసి మంత్రులు హెలికాప్టర్లలో ప్రయాణాలు చేసి ప్రజలను విస్మరించినారని అన్నారు. రాష్ట్రంలో రైతులను కార్మికులను ప్రతి ఒక్క రంగాన్ని విస్మరించి కాంట్రాక్టర్లు కమిషన్ల పేరుతో పరిపాలన చేస్తున్నారని విమర్శించారు రాష్ట్రంలో రైతులు యూరియా దొరకక హరి గోస పడుతుంటే ముఖ్యమంత్రి మంత్రులు కమిషన్ల పేరిట ప్రజలను ఇబ్బందులకు గురి చేసినారని, నేడు ఏ ముఖం పెట్టుకొని గ్రామాలలో ఓట్లు అడుగుతారని అన్నారు. ఈ బతుకమ్మకు ఆడబిడ్డలకు రెండేసి చీరలు ఇస్తానని ప్రగల్బాల్ పలికి ఒక్క చీర కూడా ఇవ్వకుండాఈ బతుకమ్మ కు కూడా తెలంగాణలో మహిళా సోదరమణులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ఈ రాష్ట్రంలో 10 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలోనే అభివృద్ధి జరిగిందని 22 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల పైగా అప్పులు చేసి కాంట్రాక్టర్ ల పేరుతో మంత్రులు పంచుకున్నారని విమర్శించారు, గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాలను గుర్తించి ఓట్లు అడగటానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ ఆరుగారెంటీలు అమలు ఎందుకు చేయలేదని నిలదీయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు, మునగాల మండలంలో అన్ని గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఎగరేయాలని అందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయతో పనిచేసుకొని పార్టీని గెలిపించాలని దిశ నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగర్ రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్లు కందిబండ సత్య నారాయణ, తొగరు సీతారాములు, వల్లపు రెడ్డి రామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్రావు, పార్టీ మండల ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్రా ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కోదాటి అరుణ ప్రదీప్, మహిళా నాయకురాలు రాణి, మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ, ఎల్పి రామయ్య, మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, లక్క్య నాయక్, గడ్డం లింగయ్య యాదవ్, ఎల్ నాగబాబు, సోమపంగు సైదులు, జిల్లా పెల్లి ప్రసాద్, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎడ్ల లింగస్వామి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన ఎడ్ల లింగస్వామి నియామకమయ్యారు. బుధవారము ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఇన్చార్జి సం దెల శ్రీనివాస్ మాదిగ సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య మాదిగ, కరగల్ల కుమార్ మాదిగ, యాకరి నరసింహ మాదిగ, పెద్దల చక్రపాణి, చెరుకు వెంకటేష్, కుక్క కుమార్, పోతగల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు పెద్దల శ్రీనివాస్, కుక్క బిక్షపతి, పెద్దల సుధాకర్, మూటపురం రవి, కుక్క లింగస్వామి, సిర్పంగి శివ తదితరులు ఉన్నారు.

# ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు



మోటకొండూర్, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎల్లమల సంజీవరెడ్డి అన్నారు. దేవి శరన్నవరాత్రులలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చండీయాగం పూజ కార్యక్రమంలో సంజీవరెడ్డి సూర్యకళారెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గాదేవి పదవ అవతారం మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డు మటన్ మార్కెట్





సెంటర్ వద్ద మహిళా భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు బుధవారం భక్తులకు మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సిఐ చర మందరాజు ,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, వ్యాపారస్తులు ఏలూరి రాంబాబు ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రారంభించారు.అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బిఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, దొంతగాని సత్యనారాయణ, అట్లూరి హరిబాబు, బెల్లంకొండ చిరంజీవి, వెంటక నారాయణ,కోల మట్టయ్య,చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, పండ్ల హుస్సేన్‌గౌడ్,కొమ్మగాని వెంకటేశ్వర్లు,దొంతగాని రాజా రమేష్,బత్తిని శ్రీనివాస్,సత్యనారాయణ,బెల్లంకొండ సత్యనారాయణ,బత్తిని మల్లయ్య, తండు వినోద్, గుండు సాయి,దొంతగాని మణిదీప్,బత్తిని సాయి, జమాల్‌పూరి దేవా,ఉత్సవ కమిటీ సభ్యులు బత్తిని ధనలక్ష్మి, బెల్లంకొండ శోభ,కొమ్మగాని వెంకటరావమ్మ, యరగాని చిన్నమంగ, బెల్లంకొండ సంధ్య,కప్పల భవాని,గుండు అనసూర్య, బెల్లంకొండ మారెమ్మ,తండు యల్లమ్మ,యరగాని సునిత, బత్తిని శైలజ పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల దుర్గా మాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



**గరిడేపల్లి :** మండల వ్యాప్తంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగు



తున్నాయి. ఉత్సవాలలో భాగంగా 9వ రోజు అమ్మవారు భక్తులకు మహిషాసుర మర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మాజీ పిఏసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డిలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో చల్లగా ఉండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామంలోని బొడ్రాయి దగ్గర ఏర్పాటు చేసిన అమ్మవారికి విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్ధప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు,గ్రామపెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గాదేవి అమ్మవారు శ్రీ మహిషాసుర





మర్దినిగా భక్తులకు బుధవారం దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రథోత్సవమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు వనం వెంకటేశ్వర్లు, పోకల దేవదాసు, కాటం వెంకటేశం, పందిరి శ్రీనివాస్, జడల చినమల్లయ్య యాదవ్, గంజి వెంకటేశం, రంగా వెంకటేశ్వర్లు బుద్ధ కృష్ణమూర్తి కొసనం అశోక్, పొన్నం లక్ష్మయ్య, బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కనకదుర్గాదేవి నవరాత్రి



ఉత్సవాలలో భాగంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో కుమారులు పల్లపు రాకేష్, పల్లపు సాయి నిర్వహించిన దుర్గాంబిక చండీ హెూమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ హెూమ కార్యక్రమంలో ఉరుమడ్ల గ్రామం భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ కనకదుర్గ దేవి దీవెనలు ఈ ప్రాంతంలోని ప్రజల పై ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భవాని మాల దారులు, భక్తులు, యువజన సంఘం నాయకులు శ్రీకాంత్, సభ్యులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** దుర్గామాత బుధవారము శుద్ధ నవమి మహిషాసుర మర్దినిగా





దర్శనమిచ్చారు. మాల్ శ్రీ గాయత్రి పీఠం ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించారు. వేద బ్రాహ్మణులు క్రివిడి సాయిబాబా శాస్త్రి వారి కుటుంబ సభ్యులు, మహిళలు భక్తులు ఉన్నారు. అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా దుర్గామాతను ప్రత్యేకంగాలంకరించి భక్తులు పూజ నిర్వహించారు. మాల్ వెంకటేశ్వరనగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దుర్గామాతను మహిసానుర మర్దినిగా ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం కుసుమండ పూజ అనంతరం వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో అమ్మవారికి కనకాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, మాజీ సర్పంచ్ అంగిరేకుల విజయ గోవర్ధన్ దంపతులు, మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్ దంపతులు, పూజారి శ్రీకాంత్ శర్మ, పాండియన్, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు. కనుకాభిషేకం తర్వాత హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ దంపతులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ దేవాలయ, కమిటీ చైర్మన్‌లు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

**మునగాల :** మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్



పార్టీ నాయకులు పోటు అశోక్ కుమార్ ప్రశాంతి దంపతులు దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో కొక్కిరేణి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని అశోక్ కుమార్ దంపతులు అమ్మవారిని కోరారు.

**యాదగిరి కొండ :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా పదవ రోజు శ్రీ మహి షాసుర మర్ధిని దేవీగా భక్తులకు దర్శనం. బుధ వారం ఉదయం ప్రాతఃకాల పూజ అర్చనలు పారాయణాలు శ్రీదేవీ మూల మంత్ర జపం, శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ నీరాజన మంత్ర పుష్ప ములు తీర్థప్రసాద వినియోగం జరిగినాయి. సాయంకాలం 7 నుండి నవావరణ పూజ, చతుషష్టి




ఉపచార పూజ, సహస్రనా మార్చనలు, సువాసిని పూజ, మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగం జరిగి నాయి. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు పురోహితులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.











# కుటుంబ సమేతంగా విజయవాడ కనకదుర్గమ్మని దర్శించుకున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : విజయవాడ కనకదుర్గమ్మను బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలతోపాటు, ఆలేరు నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.



# ఎమ్మెల్యే జైవీర్ పుట్టినరోజుకి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాగార్జునసాగర్ ఆధ్వర్యంలో అనుముల గ్రౌండ్ హాలియాలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది. కర్ణాటక లింగారెడ్డి హాజరు కావడం జరిగినది. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ ఎంట్రీ ఫీజు 1.999 వేలు అని ప్రతిమ బహుమతి, ఒక లక్ష ద్వితీయబహుమతి, 70000 తృతీయ బహుమతి, 50,000 తెలిపారు. అలాగే 32 జట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ప్లేస్ అందరికీ షూ, డ్రెస్ కోడ్ తప్పనిసరి అని ఫైనల్ కు వచ్చిన టీం లకు జెర్సీలు ఇవ్వబడును, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వినయ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నారాయణ గౌడ్, హరినాయక్, భగవాన్ నాయక్, అంకత్ సత్యం, వల్లపురెడ్డి, వెంపటి శీను, విజయ్, అశోక్ నాయక్, రామకృష్ణ, ఉపేందర్రెడ్డి, కొత్త నాగరాజు, జగదీష్, శ్రీకాంత్, మురళి, సతీష్ గౌడ్, భాను, హనుమంత రెడ్డి పాల్గొన్నారు.







